
సాక్షి

శ్రీపొట్టి శ్రీరాములు నెల్లూరు

ఆదివారం । 26 । ఫిబ్రవరి । 2023



62.342 టీఎంసీలు

సోమశిల: జలాశయంలో శనివారానికి 62.342 టీఎంసీలు ఉన్నాయి. 54 క్యూసెక్కుల ప్రవాహం వస్తోంది. పెన్నార్‌డెల్టాకు 2,000, ఉత్తరకాలువకు 703, దక్షిణ కాలువకు 400, కండలేరుకు 50 క్యూసెక్కులు విడుదల చేస్తున్నారు.



బంగారం ధరలు

24 క్యారెట్లు (10 గ్రా)	రూ.57,500
22 క్యారెట్లు ఆర్నమెంట్ (1 గ్రా)	రూ.5,136
3 శాతం జీఎస్టీతో	రూ.5,290
నవర (8గ్రా)	రూ.42,320

గరిష్టం/కనిష్టం
34.4 /22.7

వాతావరణం

జిల్లాలో ఆదివారం వాతావరణం పొడిగా ఉంటుంది. పగటి, రాత్రి ఉష్ణోగ్రతలు పెరుగుతున్నాయి. గాలిలో తేమ 47 శాతం ఉంది.

న్యూస్‌రీల్

పోర్టులో బొగ్గు దిగుమతి

ముత్తుకూరు: మండలంలోని అదానీ కృష్ణపట్నంపోర్టు ద్వారా దామోదరం సంజీవయ్య థర్మల్ ప్రాజెక్టుకు అవసరమైన బొగ్గు భారీస్థాయిలో దిగుమతి జరుగుతున్నట్లు పోర్టు ఉన్నతోద్యోగి ఒకరు శనివారం తెలిపారు. సీఐసీ ఎల్లిస్ అనే నౌక ద్వారా 1.29 లక్షల టన్నుల బొగ్గు దిగుమతి చేస్తున్నారు. విశ్వప్రీతి అనే నౌక నుంచి 75 వేల టన్నులు, డ్యుక్ షిప్ అనే నౌక నుంచి 1.64 లక్షల టన్నుల బొగ్గు దిగుమతి చేస్తున్నారు. ఎంవీ డెడాలస్ అనే నౌక నుంచి 90 వేల టన్నుల ఇనుప ఖనిజం ఎగుమతి చేస్తున్నారు.

డ్వామాలో సోషల్ ఆడిట్



డ్వామా కార్యాలయంలో సోషల్ ఆడిట్ నిర్వహిస్తున్న అధికారులు

నెల్లూరు (పొగతోట): ఉపాధి హామీ పనులకు సంబంధించి టీపీగూడూరు, ముత్తుకూరు మండలాల సోషల్ ఆడిట్‌ను శనివారం డ్వామా కార్యాలయంలో నిర్వహించారు. ఎమ్మెల్సీ ఎన్నికల నిబంధనలు అమల్లో ఉండడంతో డ్వామా కార్యాలయంలో సోషల్ ఆడిట్ నిర్వహించారు. డ్వామా అడిషనల్ పీడీ నిర్మాలరెడ్డి, క్లస్టర్ ఏపీడీ శ్రీహరిరెడ్డి, క్వాలిటీ కంట్రోల్ ఈఈ వేణుగోపాల్‌రావు పాల్గొన్నారు.

కొనసాగుతున్న విచారణ

ఇందుకూరుపేట: మండలంలోని ఇందుకూరుపేట మహిళా బ్యాంక్‌లో విచారణ కొనసాగుతోంది. సహకారశాఖ సహాయక రిజిస్ట్రార్ బీ మోజస్ మరింత లోతుగా పరిశీలిస్తున్నారు. ఇప్పటి వరకు బ్యాంక్ డైరెక్టర్ అన్నపూర్ణ, మేనేజర్ హసీనా, క్యాషియర్ రమీజా అవినీతికి పాల్పడడంతో 'కంచే చేను మేస్తే' శీర్షికతో శనివారం సాక్షిలో కథనం ప్రచురితమైన విషయం విదితమే. అధికారుల పరిశీలనలో మరి కొంత మంది బ్యాంక్ డైరెక్టర్లు అక్రమాలకు పాల్పడినట్లు ప్రాథమికంగా తెలిసింది. పూర్తి వివరాలు వెలుగుచూడాల్సి ఉంది.

లా కళాశాలలో సీట్ల కోసం దరఖాస్తుల స్వీకరణ




దరఖాస్తులు స్వీకరిస్తున్న జేసీ కూర్మనాథ్

నెల్లూరు (టౌన్): వీఆర్ లా కళాశాలలో మూడు, ఐదు సంవత్సరాల కోర్సులకు సంబంధించి దరఖాస్తులు స్వీకరిస్తున్నట్లు వీఆర్ విద్యా సంస్థల ప్రత్యేకాధికారి, జేసీ రోణంకి కూర్మనాథ్ తెలిపారు. శనివారం లా కళాశాలలో ఆయా కోర్సుల్లో ప్రవేశాలకు సంబంధించి ఆయన దరఖాస్తులు స్వీకరించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ కన్వీనర్ కోటాకు సంబంధించి ఇప్పటికే కొన్ని సీట్లను భర్తీ చేశామన్నారు. మిగిలిన సీట్లతో పాటు మేనేజ్‌మెంట్ కోటాలో ఉన్న సీట్లను భర్తీ చేయాలన్నారు. మేనేజ్‌మెంట్ కోటాలో మూడేళ్ల కోర్సులో 333, ఐదేళ్ల కోర్సులో 132 సీట్లు కలిపి మొత్తం 450 సీట్లు ఉన్నాయన్నారు. వీటిల్లో ఖాళీగా 200 సీట్లు ఉన్నాయని, వాటిని కూడా భర్తీ చేయాలన్నారు. లా సెట్‌లో ర్యాంకు సాధించని వారికి, లా సెట్ రాయని వారికి సీట్లు కేటాయిస్తామన్నారు. ప్రస్తుతం ఇందుకు సంబంధించిన కౌన్సెలింగ్ జరుగుతుందని తెలిపారు. తమిళనాడు, కర్ణాటక తదితర రాష్ట్రాల్లో బీటెక్ పూర్తి చేసిన అనంతరం లాసెట్ రాసి ర్యాంకు సాధించిన విద్యార్థులు వీఆర్ లా కాలేజీలో సీట్లు కోసం వస్తున్నారని, వీరు నాన్‌లోకల్ కావడంతో సీట్లు కేటాయింపుపై ఉన్నతాధికారులను సంప్రదిస్తున్నామన్నారు.

నకిలీలకు చెక్

విత్తనం మంచిదైతే పంట దిగుబడి పెరుగుతోంది. ఎరువులు, పురుగు మందులు నాణ్యతమైనవైతే ఖర్చు తగ్గుతుంది. అన్నదాతలు నకిలీ విత్తనాలతో మోసపోకుండా ఉండాలన్న లక్ష్యంతోనే రాష్ట్ర ప్రభుత్వం మేలిమి విత్తనం, ఎరువుల నాణ్యతకు వైఎస్సార్ అగ్రిటెస్టింగ్ ల్యాబ్ ద్వారా భరోసా కల్పిస్తోంది. నకిలీలతో పెట్టుబడి మట్టిపాలు కాకుండా కాపాడుతున్నాయి. నాణ్యమైనవిగా ధ్రువీకరించిన విత్తనాలు, ఎరువులు, పురుగు మందులు ఇప్పటికే వైఎస్సార్ రైతు భరోసా కేంద్రాల ద్వారా గ్రామాల్లోనే రైతులకు అందుబాటులోకి వచ్చాయి.

- ప్రతి నియోజకవర్గంలో వైఎస్సార్ అగ్రిటెస్టింగ్ ల్యాబ్
- విత్తనాల నాణ్యత నిర్ధారణకు ఉచితంగా పరీక్ష
- ఎరువులు, పురుగు మందులకు కూడా టెస్టింగ్ సదుపాయం
- కోడింగ్ ద్వారా ఎరువులు, విత్తనాల నాణ్యతే ప్రామాణికం



విత్తనాలు

టెస్టింగ్‌కు సేకరించిన శాంపిల్స్	551	నాణ్యమైనవి గుర్తించినవి	522
పరీక్షలు చేసిన శాంపిల్స్	539	నాసిరకంగా గుర్తించినవి	17

ఎరువులు

టెస్టింగ్‌కు సేకరించిన శాంపిల్స్	285
పరీక్షలు చేసిన శాంపిల్స్	268
నాణ్యమైనవి గుర్తించినవి	257
నాసిరకంగా గుర్తించినవి	11

పొదలకూరు: రాష్ట్ర ప్రభుత్వం వ్యవసాయ రంగానికి పెద్దపీట వేస్తోంది. ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ముందు చూపుతో విత్తనాలు, పురుగు మందులు, ఎరువుల నకిలీలకు చెక్ పెడుతున్నారు. ఇందు కోసం ప్రభుత్వం జిల్లాలోని ప్రతి నియోజకవర్గంలో డాక్టర్ వైఎస్సార్ అగ్రిటెస్టింగ్ ల్యాబ్స్‌ను ఏర్పాటు చేసింది. సర్వేపల్లి నియోజకవర్గానికి సంబంధించి పొదలకూరు నిమ్మ మార్కెట్ యార్డులో అగ్రిల్యాబ్‌ను 2021 జూలై 8న రైతుదినోత్సవం సందర్భంగా కలెక్టర్ చక్రధర్‌బాబు, మంత్రి కాకాణి గోవర్ధన్‌రెడ్డి కలిసి ప్రారంభించారు. ప్రభుత్వం మొదట రూ.50 లక్షలతో అగ్రిల్యాబ్‌ను నిర్మించేందుకు అంచనా వేసినా తర్వాత పరికరాల కోసం అంచనాలను పెంచింది. జిల్లాలో 8 నియోజక వర్గాల్లో అగ్రిల్యాబ్స్ ఉన్నాయి. ఉదయగిరి, కావలి ల్యాబ్స్ పురోగతిలో ఉండగా నెల్లూరు నగరం, రూరల్ కలిపి ఒకే చోట ఇంటిగ్రేటెడ్ అగ్రిల్యాబ్‌ను సకల సౌకర్యాలతో నిర్మిస్తున్నారు.

రీజనల్ కోడింగ్ సెంటర్లకు శాంపిళ్లు

విత్తనాలు, ఎరువులను అత్యంత పారదర్శకంగా పరీక్షించేందుకు ప్రభుత్వం రాష్ట్రంలో నాలుగు రీజనల్ కోడింగ్ సెంటర్లను ఏర్పాటు చేసింది. తిరుపతి, అమరావతి, తాడేపల్లిగూడెం, విశాఖపట్నం కోడింగ్ సెంటర్ల కింద ఎంపిక చేశారు. రాష్ట్ర వ్యాప్తంగా ఏఓలు లక్ష్యాల మేరకు ఎరువుల దుకాణాల్లో విత్తనాలు, ఎరువుల శాంపిళ్లను సేకరించి యాప్ ద్వారా బ్యాచ్ నంబరును కోడింగ్ చేసి రీజనల్ సెంటర్లకు పంపుతారు. రీజనల్ సెంటర్ల ద్వారా రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న అగ్రిల్యాబ్స్‌కు శాంపిళ్లను పంపి పరీక్షలు చేయించి నాణ్యతా ప్రమాణాలను గుర్తించి నకిలీవైతే సంబంధిత షాపులపై చర్యలకు సిఫార్సు చేస్తారు. రైతులు దగ్గరలోని ల్యాబ్స్‌కు నేరుగా వెళ్లి తాము కొనుగోలు చేసిన విత్తనాలు, ఎరువులు పరీక్ష చేయించుకునే అవకాశం కూడా ఉంది. రైతులు ప్రైవేట్ డీలర్ల వద్ద కొనుగోలు చేసే విత్తనాలు, పురుగు మందులు, ఎరువులపై పరీక్షలు చేయించుకునేందుకు ఏఓలు సహకరించాల్సి ఉంటుంది. ఇందుకోసం రైతులు ఎలాంటి నగదు చెల్లించాల్సిన అవసరం లేదు. ల్యాబ్‌లో రైతులు పరీక్షలు చేయించడానికి అలవాటు పడితే డీలర్లు సైతం అమ్మకాల్లో జాగ్రత్తలు పాటిస్తారు. విత్తనాలైతే మొలక శాతం, తేమ శాతం, విత్తన నాణ్యతపై పరీక్షలు నిర్వహిస్తారు. ఎరువులైతే నాణ్యతా ప్రమాణాలు, తేమ శాతం, పరిణామాలపై పరీక్షలు నిర్వహించి నివేదిస్తారు.

నెల్లూరులో ఇంటిగ్రేటెడ్ అగ్రిల్యాబ్

నెల్లూరు నగరం, రూరల్ నియోజకవర్గాలను కలిపి ఇంటిగ్రేటెడ్ అగ్రిల్యాబ్‌ను నిర్మిస్తున్నారు. ఇక్కడ ల్యాబ్‌లో అధునాతన సాంకేతిక పరిజ్ఞానంతో విత్తనాలు, ఎరువులు, పురుగు మందులపై పరీక్షలు నిర్వహిస్తారు. పూర్తి స్థాయిలో అమల్లోకి వస్తే రైతులకు ఎంతగానో ప్రయోజనం ఉంటుంది. జిల్లాలోని ఏ ప్రాంతం రైతులైనా నెల్లూరు ల్యాబ్‌కు వెళ్లి విత్తన పరీక్షలు చేయించుకునే అవకాశం కూడా ఉంటుంది. అగ్రిల్యాబ్స్ వల్ల భవిష్యత్‌లో నకిలీలు మార్కెట్లోకి వచ్చే అవకాశం పూర్తి లేకుండాపోతుంది.

వివిధ రకాల విత్తనాల పరీక్షలు

ఖరీఫ్, రబీ సీజన్లలో అగ్రి ల్యాబ్‌లో వివిధ రకాల విత్తనాల పరీక్షలు నిర్వహిస్తారు. నకిలీవని తేలితే సంబంధిత కంపెనీలపై అధికారులు చర్యలకు సిఫార్సు చేస్తారు. ల్యాబ్ పరీక్షలు పారదర్శకంగా ఉండేందుకు, కచ్చితమైన ఫలితాలు వెలువడేందుకు అన్ని రకాల ప్రామాణికాలు తీసుకుంటున్నారు. అగ్రి ల్యాబ్స్‌కు ఇన్‌చార్జిలుగా వ్యవసాయ సబ్ డివిజన్ సహాయ సంచాలకుడు (ఏడీఏ) వ్యవహరిస్తారు. ఒక ఏఓ డిప్యూటేషన్‌పై పని చేస్తున్నారు. ఒక టెక్నీషియన్ ల్యాబ్ పరీక్షలు నిర్వహిస్తుండగా వీరికి సహాయకుడిగా ఏఈఓ వ్యవహరిస్తారు.



విత్తనాలపై పరీక్షలు నిర్వహిస్తున్న టెక్నీషియన్



పొదలకూరులో నిర్మించిన వైఎస్సార్ అగ్రి టెస్టింగ్ ల్యాబ్

జిల్లాలో అగ్రిల్యాబ్స్ సంఖ్య	8
పనిచేస్తున్న ల్యాబ్స్	కోవూరు, ఆత్మకూరు, కందుకూరు, పొదలకూరు
పురోగతిలో ఉన్న ల్యాబ్స్	ఉదయగిరి, కావలి, నెల్లూరు

రైతులకు ప్రయోజనం



రాష్ట్రంలో రైతుల ప్రయోజనాల కోసం సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి చేపడుతున్న పథకాలు దేశంలో ఏ రాష్ట్రంలో లేవని చెప్పవచ్చు. ఆర్బీకేలు, అగ్రిల్యాబ్స్ ఏర్పాటు రైతులకు ఎంతగానో ఉపయోగపడుతున్నాయి. ఈ ల్యాబ్‌వల్ల నకిలీలకు చెక్ పెట్టవచ్చు. రైతులను ముందుగానే నష్టంబారి నుంచి కాపాడవచ్చు. ఇలాంటి పథకాలు దేశానికే ఆదర్శంగా చెప్పుకోవచ్చు.

– వేణుంబాక చంద్రశేఖర్‌రెడ్డి, రైతు, వైస్ ఎంపీపీ, మరుపూరు

అగ్రిల్యాబ్స్‌పై అవగాహన పెంచుకోవాలి



అగ్రిల్యాబ్స్‌పై రైతులు అవగాహన పెంచుకుని సద్వినియోగం చేసుకోవాలి. అధికారులు గ్రామాలకు వచ్చిన సందర్భంగా రైతులకు ల్యాబ్స్ వల్ల కలిగే ప్రయోజనాలను వివరిస్తే బాగుంటుంది. విత్తనాలు కానీ, ఎరువులు కానీ ఎక్కడ కొన్నా.. ల్యాబ్‌ల్లో టెసింగ్ చేయించుకుంటే నకిలీవి అయితే వారి నుంచి నష్టపరిహారాన్ని కొరవచ్చు. నష్టాన్ని నివారించుకోవచ్చు.

– కరిపరెడ్డి కృష్ణారెడ్డి, రైతు, మహ్మదాపురం

రైతులు శాంపిళ్లను తీసుకు రావాలి



చుట్టు పక్కల గ్రామాల రైతులు విత్తనాలు, ఎరువులను అగ్రిల్యాబ్‌లో పరీక్షల కోసం శాంపిళ్లను తీసుకు రావాలి. ల్యాబ్ సేవలను ప్రతి రైతు వినియోగించుకుంటే మంచిది. ఇందువల్ల రైతులకు నకిలీల బెడద తప్పుతుంది. ప్రభుత్వం రైతు సంక్షేమం కోసం రూ.లక్షలు వెచ్చించి ల్యాబ్‌ను నిర్మించింది. ల్యాబ్స్‌ను వినియోగించుకోవడం వల్ల మార్కెట్లో నకిలీ విత్తనాలు, ఎరువులు అమ్మడానికి బయటపడుతారు.

– కే శివనాయక్, ల్యాబ్ ఇన్‌చార్జి, ఏడీఏ, పొదలకూరు

పచ్చ పత్రికల ప్రచారాన్ని తిప్పికొట్టాలి

- సచివాలయ గృహ సారథులే కీలకం
- తండ్రీకొడుకులు జనాగ్రహానికి గురికాక తప్పదు
- కోవూరు ఎమ్మెల్యే ప్రసన్నకుమారెడ్డి



మేరిగ మురళీధర్‌ను గజమాలతో సత్కరిస్తున్న ఎమ్మెల్యే ప్రసన్నకుమార్‌రెడ్డి, నాయకులు

కోవూరు: పచ్చపత్రికల పైత్య ప్రచారాన్ని సచివాలయ గృహ సారథులే తిప్పికొట్టాలని కోవూరు ఎమ్మెల్యే నల్లపరెడ్డి ప్రసన్నకుమార్‌రెడ్డి చెప్పారు. దేశంలో ఏ రాష్ట్రంలో లేని విధంగా ఆంధ్రప్రదేశ్‌లో సంక్షేమ పథకాలు అమలు చేస్తూ సంక్షేమమే పరమావధిగా పనిచేస్తున్న ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిపై, ప్రభుత్వంపైన పచ్చపత్రికలు ప్రతిరోజూ చేస్తున్న అసత్య ప్రచారానికి మొన్నటి ఈనాడు కథనం ఒక్కటే ఉదాహరణ అన్నారు. స్థానిక రుక్మిణి కల్యాణ మండపంలో శనివారం సచివాలయ గృహ సారథులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ మన ప్రభుత్వం ఏర్పడిన తర్వాత రెండు సంవత్సరాలు కరోనాతో గడిచిపోయిందన్నారు. పనులు లేక అల్లాడిపోయారన్నారు. అయిన ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి చెప్పిన మాటకు కట్టుబడి సంక్షేమ పథకాలతో ఆదుకున్నారని గుర్తు చేశారు. కాబట్టే ప్రజలు ఆర్థికంగా నిలదొక్కుకున్నారని చెప్పారు. అదే చంద్రబాబు సీఎంగా ఉండి ఉంటే ఈ రాష్ట్రం శ్మశానం అయి ఉండేదని, ఊహించుకుంటేనే ఇప్పటికీ భయం వేస్తుందన్నారు. ముఖ్యంగా అభివృద్ధి సంక్షేమాన్ని ఇంటింటికి తెలియజేయాలన్నారు. గృహాల సందర్శనకు వలంటీర్ల సహాయం తీసుకోవాలన్నారు. గత టీడీపీ హయాంలో, మన ప్రభుత్వంలో అమలవుతున్న సంక్షేమం సుపరిపాలన గురించి గడప గడపకు చేరాలన్నారు. మరో 14 నెలల్లో ఎన్నికలు జరగనున్నాయని ఆ విషయాన్ని దృష్టిలో పెట్టుకొని సంక్షేమాన్ని వివరించాలన్నారు. చంద్రబాబు, లోకేశ్‌కు అధికారం కల్ల అని తేలిపోవడంతో ఉక్రోషంతో వ్యక్తిగత దూషణలతో ప్రజల్లో తిరుగుతున్నారని, మరోసారి జనాగ్రహానికి గురికాక తప్పదని హెచ్చరించారు.

ఇచ్చిన మాటకు కట్టుబడిన సీఎం : మేరిగ

ఇచ్చిన మాటకు కట్టుబడి నెరవేర్చే ముఖ్యమంత్రిగా వైఎస్ జగన్‌హన్‌రెడ్డి ప్రత్యేక ముద్ర వేసుకొన్నారని స్థానిక సంస్థల ఎమ్మెల్సీ అభ్యర్థి మేరిగ మురళీధర్ అన్నారు. రుక్మిణి కల్యాణ మండపంలో 'మా నమ్మకం నువ్వే జగన్' అనే కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. గతంలో ఇచ్చిన మాటకు కట్టుబడి తనకు ఎమ్మెల్సీగా ఇచ్చారన్నారు. జిల్లాలో నల్లపరెడ్డి కుటుంబానికి ప్రత్యేక స్థానం ఉందని వారి కుటుంబానికి విజేతగా మా కుటుంబం పనిచేస్తుందన్నారు. తొలుత దివంగత సీఎం వైఎస్ రాజశేఖరరెడ్డి చిత్రపటానికి పూలమాల వేసి ఘననివాళులర్పించారు. మేరిగ మురళీధర్‌ను గజమాలతో సత్కరించి సన్మానించారు. ఈ కార్యక్రమంలో డీఏఏబీ చైర్మన్ దొడ్డంరెడ్డి నిరంజన్‌బాబు రెడ్డి, ఏఎంసీ చైర్మన్ పచ్చిపాల రాధాకృష్ణారెడ్డి, వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ నలుబోలు సుబ్బారెడ్డి, ఎంపీపీ తుమ్మలపెంట పార్వతి, జెడ్పీటీసీ కవరగిరి శ్రీలత, సొసైటీ చైర్మన్ రామిరెడ్డి మల్లికార్జునరెడ్డి, యర్రంరెడ్డి గోవర్ధన్‌రెడ్డి, మోర్ల మురళీ, ప్రసాద్, ఎంఏఏబీ చైర్మన్ హరిప్రసాద్‌రెడ్డి, మండల ఉపాధ్యక్షుడు, ఎంపీటీసీ సభ్యులు, సర్పంచ్‌లు పాల్గొన్నారు.

ప్రతి ఒక్కరి సొంతింటి కల సాకారం

- పేదలకు నాణ్యమైన ఇళ్లు కట్టించడమే ప్రభుత్వ లక్ష్యం
- కలెక్టర్ కేవీఎన్ చక్రధర్‌బాబు

కావలిరూరల్: రాష్ట్రంలో ప్రతి ఒక్కరి సొంత ఇంటి కలను సాకారం చేసే సంకల్పంతో ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఎంతో ప్రతిష్టాత్మకంగా గృహ నిర్మాణాలకు శ్రీకారం చుట్టి నాణ్యమైన ఇళ్లను పేదలకు అందించే దిశగా ముందుకు సాగుతున్నామని కలెక్టర్ కేవీఎన్ చక్రధర్‌బాబు తెలిపారు. పట్టణంలోని ముసునూరు వద్ద ఉన్న జగనన్న కాలనీ మెగా లేఅవుట్‌లోని ఇళ్ల నిర్మాణాల పురోగతిని శనివారం కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఉగాది పండగ నాటికి పేదలకు నాణ్యమైన ఇళ్లను అందించే లక్ష్యంగా 16 వేల ఇళ్లను గృహ ప్రవేశాలకు సిద్ధం చేస్తున్నట్లు తెలిపారు. జగనన్న మెగా లేఅవుట్‌లో చేపట్టిన ఇళ్ల నిర్మాణాలను అత్యంత నాణ్యతా ప్రమాణాలు పాటిస్తూ త్వరితగతిన పూర్తి చేయాలన్నారు. స్వయం సహాయక సంఘంలో ఉన్న ప్రతి లబ్ధిదారుడికి రూ.35 వేలు డ్వాక్రా రుణం మంజూరు అయ్యేలా అధికారులు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలన్నారు. హౌసింగ్ లబ్ధిదారులు డ్వాక్రా గ్రూపుల్లో లేకపోతే కొత్త గ్రూపులో చేర్పి ప్రతి ఒక్కరూ గ్రూపుల్లో ఉండేట్లు చూడాలన్నారు. రూఫ్‌లెవల్ వరకు వచ్చిన ఇళ్లన్నీ వెంటనే పూర్తి చేయాలన్నారు. ఇళ్ల నిర్మాణాలు పురోగతిపై హౌసింగ్, మున్సిపాలిటీ ప్రతి రోజు పర్యవేక్షణ చేయాలన్నారు. ఒక నిర్దిష్టమైన ప్రణాళికతో ముందుకు వెళ్లి వివిధ దశల్లో ఉన్న ఇళ్ల నిర్మాణాలను ఉగాది నాటికి పూర్తయ్యేలా చర్యలు తీసుకోవాలని అధికారులకు ఆదేశించారు. ఈ కార్యక్రమంలో కలెక్టర్ వెంట హౌసింగ్ పీడీ వెంకటదాసు, ఆర్డీఓ శీనానాయక్, మున్సిపల్ కమిషనర్ శ్రీనివాసులు, తహహీల్దారు మాధవరెడ్డి, ఎంపీడీఓ సుబ్బారావు, సచివాలయ ఇంజినీరింగ్ అసిస్టెంట్లు, తదితరులు పాల్గొన్నారు.



జగనన్న కాలనీలో తిరుగుతూ ఇళ్లను పరిశీలిస్తున్న కలెక్టర్ చక్రధర్‌బాబు

ఆచరణలో సామాజిక న్యాయం

- కుల, మత, పార్టీలకతీతంగా సీఎం జగన్ సంక్షేమ పాలన
- 2024లో కూడా వైఎస్సార్‌సీపీదే అధికారం
- జెడ్పీ చైర్‌పర్సన్ ఆనం అరుణమ్మ



మాట్లాడుతున్న జెడ్పీ చైర్‌పర్సన్ అరుణమ్మ

నెల్లూరు (బారకాసు): వైఎస్సార్‌సీపీ అధికారంలోకి వచ్చినప్పటి నుంచి సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి వేస్తున్న ప్రతి అడుగులో సామాజిక న్యాయం ప్రస్ఫుటంగా కనిపిస్తోందని జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ ఆనం అరుణమ్మ అన్నారు. శనివారం నెల్లూరు నగరంలోని మాగుంట లేఅవుట్‌లో ఉన్న పార్టీ జిల్లా కార్యాలయంలో పలువురు జెడ్పీటీసీ సభ్యులతో కలిసి ఆమె మీడియా సమావేశంలో మాట్లాడారు. సంక్షేమ పథకాల ద్వారా ఆర్థిక సాధికారత, పదవుల్లో సగభాగం వాటాతో మహిళా సాధికారత, అమ్మఒడి, ఇంగ్లిష్ మీడియం చదువులు, పూర్తి ఫీజు రీయింబర్స్‌మెంట్‌తో విద్యాసాధికారతతో సీఎం జగన్‌మోహన్‌రెడ్డి అడుగులు వేస్తున్నారని చెప్పారు. ఆచరణలో సామాజిక న్యాయం చేయడమంటే ఇదే అని దేశానికి చాటి చెబుతున్నారన్నారు. సీఎం వైఎస్ జగన్ తన పాదయాత్రలో ప్రజలకు ఇచ్చిన హామీలే కాకుండా ఇవ్వని కూడా నెరవేర్చారన్నారు. వైఎస్సార్‌సీపీ పాలన పేద బడుగు బలహీన వర్గాల ప్రజలకు అండగా నిలుస్తోందని చెప్పారు. నవరత్నాల పేరుతో అనేక సంక్షేమ పథకాలను ప్రవేశ పెట్టి పేదల సంక్షేమానికి పాటు పడుతుందన్నారు. ముఖ్యంగా మహిళలు అన్ని రంగాల్లో అభివృద్ధి చెందాలన్న ఉద్దేశంతో ప్రతి సంక్షేమ పథకంలో వారికి అవకాశం కల్పించారన్నారు. రాష్ట్రంలో విద్యావ్యవస్థలో విప్లవాత్మక మార్పులు తీసుకురావడతో ప్రపంచమంతా మన రాష్ట్రం వైపు చూస్తోందన్నారు. కల, మత, పార్టీల కతీతంగా అర్హులైన ప్రతి ఒక్కరికి రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశ పెట్టే ప్రతి సంక్షేమ పథకం అందించడం జరుగుతోందన్నారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో వైఎస్సార్‌సీపీ అభ్యర్థి మేరిగ మురళీధర్ ఏకగ్రీవంగా ఎన్నిక అధికార ప్రకటన మాత్రమేనని, జెడ్పీటీసీ సభ్యులందరి తరపున ముందుగా శుభాకాంక్షలు తెలియజేస్తున్నామన్నారు. పట్టభద్రుల, ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల్లో తమ పార్టీ అభ్యర్థులైన పేర్నాటి శ్యాంప్రసాద్‌రెడ్డి, పర్వతరెడ్డి చంద్రశేఖర రెడ్డిలను అత్యధిక మెజార్టీతో గెలిపించుకుంటామని చెప్పారు. 2024లో జరిగే అసెంబ్లీ ఎన్నికల్లోనూ వైఎస్సార్‌సీపీ మరోసారి క్లీన్ స్వీప్ చేయబోతుందన్నారు. ఈ దఫా 175 స్థానాల్లో విజయం సాధించి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి సరికొత్త చరిత్ర సృష్టిబోతున్నారని ధీమా వ్యక్తం చేశారు. ఈ సమావేశంలో పెళ్లకూరు, గూడూరు, కొండాపురం, మర్రిపాడు, చేజర్ల, కలువాయి జెడ్పీటీసీలు ప్రిస్కిల్లా, యామిని, వెంకట్రావు, మల్లు సుధాకర్‌రెడ్డి, పార్థసారథి, అనిల్‌కుమార్‌రెడ్డి పాల్గొన్నారు.

బిట్రగుంట ఎస్సైపై సస్పెన్షన్ వేటు

బిట్రగుంట: బిట్రగుంట ఎస్సై చినబలరామయ్యను సస్పెండ్ చేస్తూ ఎస్పీ సీహెచ్ విజయారావు శనివారం ఉత్తర్వులు జారీ చేశారు. విధుల్లో నిర్లక్ష్యంగా వ్యవహరించడంతో పాటు రౌడీషీటర్లపై పర్యవేక్షణ కొరవడటం, పాతనేరస్తులను కట్టడి చేయడంలో అలక్ష్యంగా వ్యవహరించడంతో సస్పెండ్ చేస్తున్నట్లు ఉత్తర్వుల్లో పేర్కొన్నారు. కడనూతల అటవీ ప్రాంతంతో పాటు ముంగమూరు కూడలి వద్ద ఆకతాయిల ఆగడాలు మితిమీరడం, కడనూతలలోని ఇంజినీరింగ్ కళాశాల విద్యార్థి ఆత్మహత్య ఘటనలో కూడా ఆకతాయిల, బయట వ్యక్తుల ప్రమేయం ఉందనే ఆరోపణల నేపథ్యంలో ఎస్పీ విచారణ నిర్వహించి ఎస్సైపై సస్పెన్షన్ వేటు వేసినట్లు తెలిసింది.

ప్రాక్టికల్స్‌కు వేళాయె..

- నేటి నుంచి వచ్చేనెల 7వ తేదీ వరకు ఇంటర్ జనరల్ విద్యార్థులకు పరీక్షలు
- ఏర్పాట్లు పూర్తి చేసిన అధికారులు

జిల్లాలో..
ఏర్పాటు చేసిన సెంటర్లు : 174
విద్యార్థుల సంఖ్య : 19,978

హాల్‌టికెట్ డౌన్‌లోడ్ చేసుకోవచ్చిలా..
వెబ్‌సైట్ : బీఐఈఏపీ

హాల్‌టికెట్ ఇవ్వకపోతే ఫోన్ చేయాల్సిన నంబర్
1800 425 7635

సమస్యలుంటే ఫోన్ చేయాల్సిన నంబర్
0861-2320312


కేఏసీ జూనియర్ కళాశాలలో ల్యాబ్‌ను పరిశీలిస్తున్న ఆర్ఐఓ వరప్రసాద్‌రావు

నెల్లూరు(టౌన్): ఇంటర్మీడియట్ ద్వితీయ సంవత్సరం జనరల్ విద్యార్థులకు ఆదివారం నుంచి ప్రాక్టికల్ పరీక్షలు ప్రారంభం కానున్నాయి. వచ్చేనెల 7వ తేదీ వరకు జరుగుతాయి. వీటి నిర్వహణకు ఇంటర్‌బోర్డు అధికారులు ఏర్పాట్లు పూర్తి చేశారు. ఇవి నాన్ జంబ్లింగ్ విధానంలో జరుగుతాయి. ఆర్ఐఓ వరప్రసాద్‌రావు నేతృత్వంలో డీఈసీ కమిటీ ప్రాక్టికల్స్‌ను పర్యవేక్షిస్తుంది. ఇప్పటికే ఇంటర్ ఒకేషనల్ విద్యార్థులకు ప్రారంభమయ్యాయి.

ఎంతమంది?

ప్రాక్టికల్స్‌కు సైన్స్ విద్యార్థులు 19,978 మంది హాజరుకానున్నారు. వారిలో ఎంపీసీ 15,367 మంది, బైపీసీ 4,611 మంది ఉన్నారు. కాగా 26 నుంచి వచ్చేనెల 2వ తేదీ వరకు 87 సెంటర్లు, 3 నుంచి 7వ తేదీ వరకు 87 సెంటర్లలో రెండు విడతల్లో పరీక్షలు నిర్వహిస్తారు. ఉదయం 9 నుంచి 12 గంటల వరకు, మధ్యాహ్నం 2 నుంచి 5 గంటల వరకు జరుగుతాయని అధికారులు తెలిపారు. ఇప్పటికే 350 మంది ఎగ్జామినర్లను నియమించారు.

సీసీ కెమెరాల ఏర్పాటు

ప్రాక్టికల్స్ జరిగే కేంద్రాల్లో సీసీ కెమెరాలను తప్పనిసరి చేశారు. వాటి ద్వారా పరీక్షల జరిగే తీరును రాష్ట్ర ఇంటర్ బోర్డు అధికారులు పర్యవేక్షించనున్నారు. అదే విధంగా నాలుగు ఫ్లయింగ్ స్క్వాడ్ బృందాలను ఏర్పాటు చేశారు. ఇంకా డీఈసీ, హై పవర్ కమిటీ సభ్యులు పరీక్షలను తనిఖీ చేయనున్నారు.

హాల్‌టికెట్ ఇవ్వాల్సిందే..

ఫీజు చెల్లించలేదని కొన్ని కళాశాలల యాజమాన్యాలు హాల్‌టికెట్లు ఇవ్వకుండా విద్యార్థులను ఇబ్బంది పెడుతుంటాయి. ఈ విషయాన్ని దృష్టిలో పెట్టుకున్న ఇంటర్ బోర్డు అధికారులు టోల్‌ఫ్రీ నంబర్‌ను అందుబాటులోకి తెచ్చారు. ఆ నంబర్‌కు ఫోన్ చేస్తే వెంటనే హాల్‌టికెట్ ఇప్పించడంతోపాటు సంబంధిత కళాశాల యాజమాన్యంపై చర్యలు తీసుకుంటారు. దీంతోపాటు విద్యార్థులు ప్రథమ సంవత్సరం రోల్ నంబర్ లేదా పదో తరగతి హాల్‌టికెట్ నంబర్, లేదా ఆధార్ నంబర్‌తో వెబ్‌సైట్ నుంచి డౌన్‌లోడ్ చేసుకునే సదుపాయాన్ని కల్పించారు.

ఏర్పాట్లు పూర్తి చేశాం

ఇంటర్ ప్రాక్టికల్స్‌కు సంబంధించి అన్ని ఏర్పాట్లును పూర్తి చేశాం. వెబ్‌సైట్ నుంచి విద్యార్థులు నేరుగా హాల్‌టికెట్లను డౌన్‌లోడ్ చేసుకోవచ్చు. ప్రాక్టికల్స్ సమయంలో ఇబ్బందులుంటే ఫోన్ చేసి మా దృష్టికి తీసుకురావొచ్చు. సత్వరమే స్పందిస్తాం. ఎలాంటి ఆందోళన లేకుండా విద్యార్థులు పరీక్షలు రాయాలి.
– వరప్రసాద్‌రావు, ఆర్ఐఓ

ఎమ్మెల్సీ ఎన్నికలకు పక్కాగా ఏర్పాట్లు

- కలెక్టర్ కేవీఎన్ చక్రధర్‌బాబు


మాట్లాడుతున్న కలెక్టర్ చక్రధర్‌బాబు

కావలి: గ్రాడ్యుయేట్, టీచర్ ఎమ్మెల్సీ ఎన్నికలు ప్రశాంత వాతావరణంలో జరిగేందుకు ఏర్పాట్లు పక్కాగా చేస్తున్నామని కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి కేవీఎన్ చక్రధర్‌బాబు తెలిపారు. పట్టణంలోని జిల్లా ప్రజాపరిషత్ బాలికోన్నత పాఠశాల, జిల్లా ప్రజా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన పోలింగ్ కేంద్రాలను శనివారం ఆయన పరిశీలించారు. అనంతరం మాట్లాడుతూ మార్చి 13వ తేదీన ఎమ్మెల్సీ ఎన్నికలు జరగనున్న నేపథ్యంలో జిల్లాలోని నాలుగు రెవెన్యూ డివిజన్స్ పరిధిలోని ఏర్పాట్లను ముమ్మరంగా చేస్తున్నామన్నారు. గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీకి సంబంధించి 129, టీచర్ ఎమ్మెల్సీకి 40 పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేశామన్నారు. పట్టభద్రుల ఓటర్లు 1,07,635 మంది, ఉపాధ్యాయ ఓటర్లు 8,165 మంది ఉన్నారన్నారు. ఎన్నికల ప్రవర్తనా నియమావళి కచ్చితంగా అమలు జరిగేలా చర్యలు తీసుకున్నట్లు చెప్పారు. 95 క్రిటికల్, 74 సాధారణ పోలింగ్ కేంద్రాలుగా గుర్తించారన్నారు. కలెక్టర్ వెంట ఆర్డీఓ శీనానాయక్, పలు శాఖల అధికారులున్నారు.

పెద్దాస్పత్రి కమిటీ కో–ఆర్డినేటర్‌గా లక్ష్మీసునంద

- రెండోసారి అవకాశం


ఆదాలకు మొక్క అందజేస్తున్న లక్ష్మీసునంద

నెల్లూరు(అర్బన్): నెల్లూరులోని ప్రభుత్వ మెడికల్ కళాశాల, అనుబంధ గవర్నమెంట్ జనరల్ హాస్పిటల్ (పెద్దాస్పత్రి) అభివృద్ధి కమిటీ కో–ఆర్డినేటర్‌గా లక్ష్మీసునందను కొనసాగిస్తూ ప్రభుత్వం శనివారం ఉత్తర్వులు జారీ చేసింది. ఆమె మూడేళ్లుగా కో–ఆర్డినేటర్‌గా కొనసాగుతున్నారు. పేదలకు నాణ్యమైన వైద్యం అందేలా ఆమె కృషి చేస్తున్నారు. ఈ సందర్భంగా పెద్దాస్పత్రిలో విలేకరులతో మాట్లాడుతూ ఉత్తర్వులు ఇచ్చిన నేపథ్యంలో సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. కో–ఆర్డినేటర్‌గా కొనసాగేందుకు సహకరించిన ఎంపీ, వైఎస్సార్‌సీపీ నెల్లూరు రూరల్ నియోజకవర్గ సమన్వయకర్త ఆదాల ప్రభాకర్‌రెడ్డి, మంత్రి కాకాణి గోవర్ధన్‌రెడ్డి, నెల్లూరు సిటీ ఎమ్మెల్యే అనిల్‌కుమార్ యాదవ్‌కు ధన్యవాదాలు తెలిపారు. మరింత బాధ్యతగా పనిచేస్తానన్నారు. ఆస్పత్రి అభివృద్ధికి కృషి చేస్తానన్నారు. ఆమె ఆదాలను ఆయన కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిశారు.

వరల్డ్ రికార్డు కోసం మార్షల్ ఆర్ట్స్ విన్యాసాలు



నెల్లూరు(స్టోన్‌హౌస్‌పేట): భారత్ బుక్ ఆఫ్ టాలెంట్ ఆఫ్ వరల్డ్ రికార్డు కోసం మార్షల్ ఆర్ట్స్ విన్యాసాన్ని విద్యార్థులు శనివారం నిర్వహించారు. నెల్లూరు బాలాజీనగర్‌లోని నలంద స్కూల్ ప్రాంగణంలో జరిగిన ఈ కార్యక్రమంలో చెన్నై, తెలంగాణ, ఆంధ్రప్రదేశ్‌ల నుంచి 150 మంది విద్యార్థులు హాజరయ్యారు. విద్యార్థులు రెండు నిమిషాల వ్యవధిలో 36,000 మోస్ట్ ఫుల్ కాంటాక్ట్ ఇన్ స్ట్రైక్‌లు చేసి రికార్డు నెలకొల్పారని ఆ స్కూల్ చైర్మన్ ఎండీ మజహర్ తెలిపారు. ఎంఎస్ఎంఈ స్టేట్ డైరెక్టర్ కరిముల్లా ముఖ్యఅతిథిగా విచ్చేసి విద్యార్థులను అభినందించారు. ఆర్గనైజర్ సైక్లో మార్షల్ ఆర్ట్స్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు ఇబ్రహీం, ప్రిన్సిపల్ ఎస్‌కే ఖాశింపీరా, ఫిజికల్ డైరెక్టర్ ప్రభాకర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఇంటికి వెళ్తుండగా.. గుండెనొప్పితో..

- బుచ్చిరెడ్డిపాళెంలో వ్యక్తి మృతి

బుచ్చిరెడ్డిపాళెం: ఓ వ్యక్తి స్కూటీపై ఇంటికి వెళ్తుండగా గుండెనొప్పి రావడంతో కింద పడి మృతిచెందిన ఘటన బుచ్చిరెడ్డిపాళెం శివారులోని ముంబై జాతీయ రహదారిపై శనివారం జరిగింది. పోలీసుల కథనం మేరకు.. హరినారాయణ (50) అనే వ్యక్తిది బుచ్చిరెడ్డిపాళెం. అతను నెల్లూరు నుంచి బుచ్చిరెడ్డిపాళేనికి స్కూటీపై బయలుదేరాడు. ఈ క్రమంలో బుచ్చిరెడ్డిపాళెం సమీపంలోకి వచ్చే సరికి తీవ్ర గుండెనొప్పి వచ్చింది. స్కూటీ అదుపు తప్పడంతో రోడ్డు పక్కన పడిపోయి అక్కడికక్కడే మృతి చెందాడని పోలీసులు తెలిపారు.

నెల్లూరు పౌల్ట్రీ అసోసియేషన్ ధరలు

బ్రాయిలర్ (లైవ్)	: 106
లేయర్ (లైవ్)	: 75
బ్రాయిలర్ చికెన్	: 190
బ్రాయిలర్ స్కిన్‌లెస్	: 210
లేయర్ చికెన్	: 128



పొదలకూరు నిమ్మధరలు (కిలో)

పెద్దవి	: రూ.70
సన్నవి:	రూ.60
పండ్లు	: రూ.30



సండే క్లాసిఫైడ్స్ సాక్షి

EDUCATION

DIRECT FINAL YEAR

■Last Chance:10th, Inter, Direct Degree (Disc), BA, B.Com, B.Sc, BBA, BCA, BMLT, DMLT,B.Tech,Diploma,MA,M.Com,M.Sc, MBA,MCA Regular/lateral entry.9381287629 [T-4026]

HOME TUTIONS

■1to X ఇంటర్, EAMCET, JEE Mains IIT & NEET లకు మీ ఇంటివద్దే/మా వద్ద సీనియర్లచే 100% ర్యాంకు గ్యారంటీ శిక్షణ. శ్రీ చరణ్ IIT & NEET అకాడమీ. 99635 18004 [NA-21751]

TRAINING

■Govt పథకం DDU, GKY ద్వారా ఉచితంగా Computers, Tally, English మరియు టైలరింగ్ నందు శిక్షణ ఉచ్చి Jobs కల్పించబడును.ఉచిత హాస్టల్ వసతి కలదు. సంప్ర: 81061 46126. [NA-11375]

REAL ESTATE

■స్పాట్ క్యాష్‌తో కనుపర్తిపాడులోని శ్రీగిరి, రాజ్యలక్ష్మీ, వెంకటరమణ, వసుధ, ఆర్.కె, విజయలక్ష్మీ, కావేరి, సిరి లేఅవుట్లలోని ప్లాట్‌లు కొనబడును, అమ్మబడును. 98494 89529. [NA-10465]

■శ్రీనివాసకన్సల్‌టెన్సీ:మహావీర్, క్రిష్ణవేణి, త్రివేణి, ప్రశాంతి,వసుధ, RK, MK, హనుమగిరి, విజయలక్ష్మీ,పార్థ,జనచైతన్య,అపోలో,ఆదిత్య,ద్వారకామయిలలో ప్లాట్లు కొనబడును. సంప్ర: 90004 34754. [NA-21736]

■జన చైతన్య, పార్థసారథి,అపోలో,ఆదిత్య, ఎం.జి బ్రదర్స్, సహజ సింధు, ధనలక్ష్మీపురం, కాకుపల్లి, మాదరాజు గూడూరు, బ్రహ్మదేవి ఏరియాలలో లే అవుట్‌లలోప్లాట్లుఅమ్మదలచిన. 94946 47066. [NA-21741]

■నెల్లూరు, మాగుంటలేఅవుట్, కింగ్స్‌కోర్ట్, రామలింగాపురం, శ్రీహరినగర్, సరస్వతినగర్, ఇస్కాన్ సిటీ, లెక్చరర్స్‌కాలనీ ఏరియాలలో కమర్షియల్ మరియు ఇళ్ల ప్లాట్లు, నగరంలో పెద్ద ప్రాపర్టీలు కొన, అమ్మదలచినవారు సంప్ర: 8989141489. [NA-10433]

■నెల్లూరు మాగుంట లేవుట్‌లో కమర్షియల్, రెసిడెన్షియల్ ప్లాట్లు,కింగ్‌కోర్టులే అవుట్‌లో ప్లాట్లు, శ్రీహరినగర్, లెక్చరర్స్ కాలనీ, ఇస్కాన్ సిటీ నగరంలోని అన్ని ఏరియాలలో పెద్ద ప్రాపర్టీలు మరియుతడ,అక్కంపేట, ముత్తుకూరుకృష్ణపట్నం పోర్టు దగ్గర 50 నుండి 100 ఎకరములు పొలాలు కొనదలచిన,అమ్మదలచినసంప్ర: 93471 13459. [NA-10472]

COMMERCIAL SPACE FOR SALE

■ కమర్షియల్ బిల్డింగ్ ఫర్ సేల్: నెల్లూరు ట్రంక్ రోడ్ నందు మూడు అంతస్తుల షోరూం బిల్డింగ్ అమ్మబడును. నెలకి సుమారు 80 వేలు నుంచి లక్ష రూపాయలు అద్దెవచ్చును. ధర: 2 కోట్ల 50 లక్షలు. నో బ్రోకర్స్. 9948649818 [G-6283]

FOR SALE

■కాకుపల్లిలో గృహ నిర్మాణానికి సిద్ధంగా ఉన్న 26 చ॥అ॥ ఖాళీ స్థలం అమ్మకానికి కలదు. DTCP ఆమోదంతో. ఫోన్: 9553155155 [WB-55628]

FLAT FOR SALE

■Newly constructed 2BHK Flats for sale in iskon city Nellore. Ready to occupy. Mob: 8142961601 [WB-54559]

■నెల్లూరు, వేదాయపాళెం, తిక్కవరపు లే అవుట్ Near LLF స్కూల్ Sai Sloka అపార్ట్‌మెంట్ నందు 3బెడ్ రూమ్ (1500Sft) కలిగిన ప్రీమియం ఫ్లాట్స్ అమ్మకమునకు కలవు.వివరములకు సంప్రదించండి: 99050 50557. [NA-21724]

■నెల్లూరు, కొండాయపాళెం ఏరియా, వనంతోపు Exten గంగ్రోతి నగర్ నందు ఆధునిక వసతులతో నూతనంగా నిర్మించిన DRK Fortune అపార్ట్‌మెంట్‌లో 2BHK ఫ్లాట్లు అమ్మబడును. Ready to Occupy సంప్ర: 9030044271, 98660 17066. [NA-11236]

■నెల్లూరు RTO ఆఫీస్ రోడ్డులోని Hinduja Residency నందు ఆధునిక హంగులతో అనుకూలమైన ధరలలో East/West Facing 1050/1070 Sft అడుగుల నిర్మాణం కలిగి తక్షణమే గృహ ప్రవేశమునకు సిద్ధంగా ఉన్న 2BHK ఫ్లాట్స్ అమ్మబడును. 6301430789,9986008989. [NA-21747]

■నెల్లూరు పొదలకూరురోడ్డు నిప్పో సెంటర్ లోని సాయిబాబాగుడి ఎదురు స్ట్రీట్‌లో Pride Constructions వారు నిర్మిస్తున్న Pride Avenue అపార్ట్‌మెంట్ కన్‌స్ట్రక్షన్ జరుగుతుంది.3BHK,2BHK FlatsSales కు గలవు.మార్చి2023కుOpeningఇవ్వబడును. వివరములకు సంప్రదించండి: 94402 76429, 72076 10944. [NA-21689]

HOUSE FOR SALE

■Vedayapalem 524004 Plot 90x48 feet East Built up: 4900 Sq Ft. Tel : 8500440440 what's up only. 7 to 9 pm, psreddy188@gmail.com. [HA-9754]

■నెల్లూరు సిటి లీలామహల్ థియేటర్ వెనుక రజకవీధిలో 8అం॥వెస్ట్‌ఫేస్‌ఓల్డ్‌ఇండిపెండెంట్ హౌస్ స్థలం రేటు కన్నా తక్కువ (26లక్షలు) అమ్మబడును. సంప్రదించండి: 8179313362. [N-1216390]

■మైపాడు రోడ్డు 3 మైలులో విద్యావీరా స్కూల్ ప్రక్కన 21 అం॥ స్థలంలో 38 అకణం కట్టుబడితో ఇల్లు న్యూ G+1 అమ్మబడును. సంప్రదించండి: 8978593803, 6302779271. [N-1226118]

■ నెల్లూరు, రంగనాయకులపేటలో 27 మరియు 44 అంకణముల ఉత్తర ఫేసింగ్ 2 ఇండ్లు అమ్మబడును. వివరములకు సంప్రదించండి: 96409 15599, 98496 48666. [N-1226110]

■నరుకూరు సెంటర్‌కు అతి దగ్గరలో కౌస్తుభం ఎస్టేట్ గోల్డ్ (గేటెడ్ కమ్యూనిటి) నందు అన్ని వసతులు గల తూర్పు, పడమర ఇళ్ళు అమ్మబడును. సంప్ర: 98483 35441, 94933 55114. [NA-5332]

FOR SALE

■పొదలకూరురోడ్డు వసుధానగర్ నందు 16.75 అం॥ల స్థలము నందు 15అం॥ల కట్టుబడి కలిగిన పడమర ఫేసింగ్ న్యూకన్‌స్ట్రక్షన్ ఇల్లు అమ్మబడును. సంప్ర: 9052590869, 8074705548. [NA-5386]

LAND FOR SALE

■మనుబోలులో హైవేకి 100 మీటర్ల దూరంలో ఒక ఎకరా పొలం అమ్మబడును. వివరములకు సంప్రదించండి:9390845455, 6303724464. [N-785405]

■పొలము అమ్మబడును. మాగాణి పొలము 2 పంటలు పండేది, 12 ఎకరములు పొలము కాలాయపాళెం గ్రామం దగ్గర, (చేజర్ల మండలం, నెల్లూరుజిల్లా)అమ్మబడును.సంప్ర:9490769805 [NA-10471]

PLOT FOR SALE

■కృష్ణపట్నం పోర్ట్ రోడ్ అనుకొని 275000/- లకే ప్లాట్లు అమ్మకమునకు కలవు. వివరములకు సంప్రదించండి: 70956 60909. [NA-581]

■అంకణం 35వేలు, నెల్లూరు రైల్వేస్టేషన్‌కూ 7 కి.మీ దూరంలో చిన్నచెరుకూరు నందు DTCP అప్రూవ్ లే అవుట్ నందు కొద్ది ప్లాట్లు కలవు. లోన్ సౌకర్యంకలదు.శ్రీసాయికన్సల్టెన్సీ:9885277699. [N-785406]

■కాకుపల్లి, పామ్ కోస్ట్‌లో ప్లాట్ నెం–77, సిందూ తపోవన్‌లో ప్లాట్ నెం–4, యం.జి బ్రదర్స్ ప్లాట్‌నెం–249, యం.కె. లేవుట్‌లో ప్లాట్ నెం–19, గుండ్లపాలెం రోడ్డుకి 2 ప్లాట్‌లు. 98664 10052. [N-1159045]

■నెల్లూరు మూలాపేట శివగిరికాలనిలో E/F 33 1/3 అం॥ (40x60) ప్లాటు అమ్మకం కొనదల చిన వారు నేరుగా సంప్రదించండి. సెల్: 94919 26194 (నో బ్రోకర్స్). [N-1226214]

■కోవూరులో కమర్షియల్ బిట్ సుమారు 72 అం॥ల హైవే బిట్ రెండు వైపులా రైట్స్. అంకణము రేట్ 1లక్ష85వేలు కావలసినవారు ఈ నెంబరుకు సంప్ర: 94407 11011. (నో బ్రోకర్స్). [NA-21688]

■మూలాపేట దగ్గర గల శివగిరికాలనీ నందు తూర్పు ఫేసింగ్ కల్గిన 31అం॥ల స్థలం అమ్మబడును.1అంకణం 250000/- వివరములకు సంప్రదించండి: 80995 80581. [NA-21722]

■పోతిరెడ్డిపాళెం వారధిసెంటర్ సమీపంలో NUDA లే అవుట్ నందు 25అం॥లు ప్లాట్లు అమ్మబడును. వివరములకు సంప్రదించండి: 99088 79397. [NA-21650]

■బుచ్చిదగ్గర బాంబే మెయిన్‌రోడ్‌లో భవిష్యనిధి లే అవుట్ నందు తూర్పు ఫేసింగ్ కల్గిన 36అం॥ల ప్లాట్లు అమ్మకమునకు కలవు. వివరములకు సంప్రదించండి: 99088 79397. [NA-21661]

■నెల్లూరు టౌన్ కార్పొరేషన్ పరిధి నారాయణరెడ్డిపేటలో NUDA అప్రూవ్ గల శ్రీసాయి బృందావనం గార్డెన్స్ లే అవుట్ నందు 20, 25 అం॥ల ప్లాట్లు అమ్మకమునకు కలవు. 83096 73242. [NA-21769]

■పోతిరెడ్డిపాళెం వారధిసెంటర్ సమీపంలో నూతన NUDA లే అవుట్ నందు 25అం॥ల ఈస్ట్, వెస్ట్ ప్లాట్లు సేల్స్‌కు కలవు. వివరములకు సంప్రదించండి: 78938 16550. [NA-21735]

■హరనాథపురం గ్యాస్ గోడౌన్ దగ్గర విద్యానగర్ లే అవుట్‌లో క్లియర్ టైటిల్ గల (60x80 నార్త్, వెస్ట్ కార్నర్) 33అం॥లు గల 2 ప్లాట్లు అమ్మబడును. సంప్ర: 99497 01555, 91777 08555. [NA-21762]

■నెల్లూరునుండి17కి.మీ దూరంలో వెంకటాచలం NH5కు సమీపంలో NR టౌన్ షిప్ లే అవుట్‌లో 16.66అం॥లప్లాటుఅంకణం30,000/-మాత్రమే .సేల్స్‌మేనేజర్. 80088 67877,0861-3561977. [NA-21765]

■సూళ్ళూరుపేట నేషనల్ హైవే-5 అనుకొని Opp. తారకరామ Textile Park ఎంట్రన్స్‌కు చేరువలో సత్యంజీ నగర్ అప్రూవ్ లే అవుట్ నందు 50 అం॥ కమర్షియల్ ప్లాటు (Car Home ప్రక్కన) అమ్మకానికి కలదు. సంప్ర:9884632183,7358703743. [NA-5343]

■నెల్లూరు నుండి 10 నిమిషాల ప్రయాణం, ముత్తుకూరు రోడ్డుకి కాకుపల్లి దగ్గర నుడా అప్రూవ్ లే అవుట్ ప్లాట్లు అన్ని డెవలప్‌మెంట్స్ వెంటనే ఇళ్ళు కట్టుకొనుటకు బ్యాంక్ లోను సౌకర్యంతో కలవు. సంప్ర: 63094 37221. [NA-5388]

■నెల్లూరు టౌన్ కొత్తూరు అంబాపురం రాక్ ఇంగ్లీష్ మీడియం స్కూల్ ప్రక్కన వెంటనే ఇళ్లు కట్టుకొనుటకు అనుకూలమైన 33.33 అంకణముల పడమర దిక్కు ప్లాట్ కేవలం 17 లక్షలకు అమ్మబడును. సెల్: 88866 71444. [NA-5387]

TO-LET

■Hospital For Rent. Ramesh Reddy Nagar (Near RTC Bus Stand). Nellore For Ophthalmologist / Radiologist. Contact 94404 39482. [NA-2411]

■2BHK for Rent - Independent House (1st floor) at New SBI Colony, Podalakur Road, Nellore. Contact: 63093 54630. [NA-586]

■2BHK Flat Available for Rent at 2Floor, Srinivasa Residency Main Road, Dhana lakshmipuram. Rent Rs. 6700/-. (Including All). Contact 94402 75640. [NA-585]

■నెల్లూరు రామలింగాపురంలో చైతన్య కాలేజి దగ్గర సింగిల్ పోర్షన్ ఇల్లు బాడుగకు కలదు. సంప్రదించండి: 7671000100, 7672000200. [NA-1159043]

■రసం రామకృష్ణారెడ్డి లేఅవుట్ (10జన్‌పథ్) సాక్షి పేపర్ ఆఫీస్ దగ్గర, మెయిన్ బైపాస్ ప్రక్కన స్థలంలో మీకు కావలసిన విధంగా గోడౌన్ నిర్మించి ఇస్తాము. సెల్: 83098 94337. [N-1159050]

■బుజబుజనెల్లూరు దగ్గర ఆఫీసు, గోడౌన్ మరియు వాచ్‌మెన్ రూముతో కలిపి బాడుగకు ఇవ్వబడును. వివరములకు సంప్రదించండి: 90105 59955. [NA-10469]

■నెల్లూరు పొగతోట నందు హాస్పిటల్స్‌కు మరియు ఆఫీసులకు అనుకూలమైన బిల్డింగ్ బాడుగకు కలదు. వివరములకు సంప్రదించండి: 83677 12882. [N-1216466]

■నెల్లూరు ఉస్మాన్ సాహెబ్‌పేటలో శ్రీ అవెన్యూ అపార్ట్‌మెంట్‌లో నెంబర్ 406 సింగిల్ బెడ్‌రూమ్ ఫ్లాట్ అన్ని వసతులతో బాడుగకు ఇవ్వబడును. సంప్రదించండి : 97011 76986. [NA-11377]

■నెల్లూరు మూలపేట రామయ్యబడి ఎదురు వీధిలో 2BHK House 24గం॥ల నీళ్ల సౌకర్యంతో మరియు టు వీలర్ పార్కింగ్‌తో బాడుగకు కలదు. అద్దె:10,000/-. సంప్ర: 93999 54311. [NA-21779]

■నెల్లూరు సిటీ ముఖ్యకూడలి ట్రంకురోడ్డులో గ్రౌండ్‌ఫ్లోర్‌లో 725Sft గల రోడ్ ఫేసింగ్ షాపు అద్దెకు ఇవ్వబడును. వివరములకు సంప్రదించండి: 91337 65986, 70136 38650. [NA-583]

■నెల్లూరు భక్తవత్సలనగర్ మినిబైపాస్‌రోడ్ నవ టైల్స్ ప్రక్కవీధిలో 2బెడ్‌రూమ్ ఇల్లు అద్దెకు ఇవ్వబడును. (వెజిటేరియన్స్ మాత్రమే). సంప్రదించండి: 9186135 60908, 91824 42486. [NA-2412]

■దర్గామిట్ట యం.జి.మాల్ దగ్గర ఒక్కొక్క రూమ్ 600Sft గల 2 రూమ్స్ మొత్తంగాని, విడివిడిగాని ఆఫీసులకు / గోడౌన్స్‌లకు బాడుగకు కలదు. పార్కింగ్ కలదు. సంప్రదించండి.81065 84618. [NA-21742]

■తూర్పుఫేస్ 2బెడ్‌రూమ్స్, 1స్టడీ రూమ్ ఇండిపెండెంట్ గ్రౌండ్ ఫ్లోర్, కారుపార్కింగ్ ఇల్లు. రెంట్: 15000/-. మెడికల్ కాలేజి ఎదురుగా, దర్గామిట్ట, నెల్లూరు. సంప్ర: 96181 15733. [NA-21721]

■వేదాయపాలెంసెంటర్, మెయిన్ రోడ్, ఈస్ట్ ఫేసింగ్, 2 BHK హౌస్, కోచింగ్ సెంటర్/ఆఫీస్/గోడౌన్ షాప్స్ (1/2) అద్దెకు ఇవ్వబడును ఫోన్: 8500129223. [WB-52592]

■డా॥ఎస్.శ్రీనివాసులు రెడ్డి, ఇందిరామనార్ అపార్ట్‌మెంట్, 3వ ఫ్లోర్, 3BHK ఫ్లాట్ (2400 Sqft) టెక్కె మిట్ట, ఇండేన్ గ్యాస్ లేన్, OPP: కస్తూరి దేవి విద్యాలయం, నెల్లూరు. డాక్టర్స్ మరియు ఎంప్లాయిస్‌కు మాత్రమే అద్దెకు ఇవ్వబడును. సెల్: 90304 21848, 93910 24035 [L-793047]

SERVICES

■బుజ్జీస్ బ్యూటీపార్లర్ Opp. సండేమార్కెట్ పొగతోట, నూతన విధానాలతో స్పెషల్ ట్రీట్‌మెంట్ కలదు. బ్రైడల్ మేకప్, హెయిర్ స్టైల్ మా ప్రత్యేకత. సంప్రదించండి.: 2347011. [NA-5091]

■ వ్యక్తిగత, వ్యాపారం, వ్యవసాయ ఆస్తి, టేకోవర్ లోన్, NPA కేసులు తక్కువ సిబిల్ స్కోర్ కూడా రుణానికి వర్తిస్తాయి. సంప్ర: 94630 26237 [T-1750]

■LED లైట్లు తయారీతో, కష్టపడి జీవితంలో ఉన్నతస్థాయికిఎదగాలనుకునే నిరుద్యోగులకు, ప్రతినెలా అంకెల ఆదాయం పొందే అవకాశం. కనీస పెట్టుబడితో, సోల్డరింగ్ వర్క్ తెలిసిన వారు సంప్ర : HARIYAS ఎంటర్ ప్రైజెస్, కావలి. సెల్ : 81433 43904. [A-440]

ASTROLOGY

■విద్య, ఉద్యోగం, ప్రేమ, పెళ్లి, భార్య భర్తల కోర్టు సమస్యలు మరియు వ్యాపారం, కళారంగం, రాజకీయం, గ్రహ, గృహ సమస్యలను మీ ముఖం చూసి చెప్పబడును. శాంతి పూజలు చేయించబడును.ఓంశక్తి జ్యోతిష్యాలయం, శ్రీ రాజరాజేశ్వరి గుడి ఎదురుగా, నెల్లూరు. సంప్రదించండి: 70974 44947. [NA-1490]

BUSINESS OFFER

■ప్రముఖ కంపెనీలో పని చేయుటకు మంచి కమ్యూనికేషన్ స్కిల్స్ కలిగిన వారు Agents గా కావలెను. ఫోన్ : 9034974058 [H-792938]

■పర్మినెంట్ బిజినెస్ వన్‌టైమ్ పెట్టుబడిలోనే లైఫ్ టైమ్ మాస్టర్ ఫ్రాంచైజీ లీడింగ్ మల్టీ బిజినెస్ డైలీ సపోర్టు+ట్రైనింగ్+మంచి భవిష్యత్తు + ఆదాయం +15 సం॥ల అనుభవం. ఫోన్ : 9908743808 [HA-5600]

GOLD FINANCE

■బంగారం బ్యాంకులలో/ఏ ఇతర ప్రైవేటు సంస్థలలో తాకట్టులో ఉన్నవి విడిపించి ఈ రోజు మార్కెట్ ధర ప్రకారం కొనబడును. (స్పాట్ క్యాష్) 100% జెన్యూన్. ✆ 76508 91999 [B-786685]

HEALTH CARE

■షుగర్ చెప్పులు,కాళ్ళ నొప్పులు చెప్పులు MCR, MCP డాక్టర్ చెప్పులు, లిబర్టీ ఫుట్‌వేర్‌లో మాత్రమే దొరుకును. Opp. R.s.బ్రదర్స్ ట్రంక్‌రోడ్డు, నెల్లూరు. సంప్ర: 73829 88916. [NA-1216389]

MARRIAGE SERVICE

■రెడ్డి పెళ్ళి సంబంధాలు, ముస్లిము పెళ్ళి సంబంధాలు NRI,Doctors,Software,Govt ఉద్యోగులు కొరకు, రెండవ పెళ్ళి ముస్లిము మరియు రెడ్డి కొరకు సంప్ర: 95503 43757, 94409 34995. [NA-5292]

■శ్రీరస్తు మ్యారేజ్ బ్యూరో : గత 20 సం॥ అనుభవంతో అన్ని కులములు– మతముల వారికి త్వరగా మంచి సంబంధము చూపబడును.1st &2nd మ్యారేజ్ సంబంధములు చూడబడును. ఫీజు& ఇతర వివరములకు సెల్:6305709040 [NA-1493]

RHEUMATOLOGY

■డా.పి.దామోదరం,MD,DM(NIMS)రుమటాలిజిస్ట్–కీళ్ళవాతం నిపుణులు,శుభోదయ రుమటాలజీ సెంటర్,Opp. SBH Bank, జయనగర్, తిరుపతి,9391344644, 9704582045. [T-753]

TOURS & TRAVELS

■గంగపుష్కరాలకు A/Cబస్సుయాత్ర: ఒరిస్సా, బీహార్, ఉత్తరప్రదేశ్‌లోని పుణ్యక్షేత్రాలు చూచుటకు తే 12-4-23. 15రో॥ 9రైట్ హాల్ట్స్, భో॥ రూ॥తో సహా 1టి॥ రూ 22,500/-. రైలు యాత్ర అమర్‌నాథ్‌కు తే 5-7-23. 16రో॥ భో॥టి॥ 1టి॥ రూ 26,000/-. సంప్ర: బొబ్బల శేషయ్య. సెల్: 98665 27640. [NA-2405]

OLD AGE HOME

■నిర్మలా ఓల్డ్ ఏజ్ హోం, రిటైర్డ్ ఉద్యోగులకు, పెద్దలకు, ఫిజియో థెరపి వారికి వసతి. మంచాన ఉన్న వారికి ఆయాల సేవలు, డయాబెటిస్ నియంత్రణకై మిల్లెట్స్‌తో కూడిన డైట్ ప్లాన్ మా ప్రత్యేకత. సెల్: 63014 25625. [NA-10462]

WANTED

■Wanted Graguates (B.Com, B.Sc, B.tech) for Office work in a Factory Near Manubolu (Ladies Only). Contact 9502738983. [N-1227205]

■Lotus Tiles & Sanitary Magunta Lay Out, Nellore. Wanted : Sales man, Sales Womaen. Sr.Accountant, Jr.Accountant. Contact 79956 55576. [NA-85]

■We Need Fair Girls with Good Communication Skills For Front Office and Marketing, Good Salary @ Hotel Tejaswini Grand. Nellore. 7674961399. [NA-21778]

■Wanted Female Tally Accountant (freshers also) For Viranchi Marketing and Communications. Contact 97019 55118, 92464 31118. [NA-21774]

■Wanted Female Telecallers For NRS Associates at Balaji Nagar in Nellore. Salary: 8K to 12K. Contact 98805 88009, 98854 70647. [NA-5382]

■Wanted Trainers Solar Installer, M.S.Office, Tally, Java, Computer Operator, HR, Beautician, Receptionist. Contact: 85003 18933, 90001 73808. [NA-11373]

■Wanted Experienced Preferably with Degree to work as Quarry Supervisor at Mamuduru. Computer Knowledge will be Considered as additional Talent. Pl Call : 98660 86696, Mr.P.Srinivas. [NA-21772]

■RNK Agro chemicals requires fields sales executives any qualification fresh or 2yrs experiance location at West Godavari, Krishna, Nellore, East Godavari. Kindly send resume to hr@rnkrohit.com Call 9000558060 [HA-3359]

■D.S.Dhaba & Garden Restaurant నందు Monthly Salary based వెయిటర్స్ కావలెను. సంప్రదించండి: 95507 19294. [N-1159046]

■రామలింగాపురంలో ఉండుటకు వాచ్‌మ్యాన్ కావలెను. (భార్య భర్తలకు ప్రాధాన్యత). సంప్రదించండి: 76710 00100, 76720 00200. [N-1159044]

■అకౌంట్ సెక్షన్‌కు MS Office, MS Word లో అనుభవం కలిగిన (పార్ట్‌టైం, ఫుల్‌టైం) లేడీస్ కావలెను. సంప్రదించండి: 94454 54786. [NA-21740]

■ప్రముఖ సంస్థ నందు మీ ఇంటి దగ్గర ఉంటూ పార్ట్‌టైం/ఫుల్‌టైం పోస్టల్ కవర్లపై అడ్రస్‌లు వ్రాయుటకు స్త్రీ/పురుషులు కావలెను. నెలకు 10-15వేలు వరకు సంపాదన. ఫ్రీ బుక్‌లెట్ కొరకు 9059509586 [G-781918]

■శ్రీ వీరరాఘవ పెస్టిసైడ్స్, కావలి నందు పెస్టిసైడ్స్ మార్కెటింగ్ చేయుటకు Ag B.Sc / MBA చేసిన వారు కావలెను. వయస్సు: 25సం॥ – 35సం॥ వరకు. సంప్ర: 90598 32123, 96662 94244. [N-1227040]

■HOTEL Nellore Grand కోవూరులో Customer Receiving గా పని చేయుటకు 30సం॥ Below వయస్సు గలవారు లేడీ స్టాఫ్ కావలెను. సంప్రదించండి:96183 31199. [N-785407]

■అర్జెంటుగా టెలికాలర్స్(F) జీతం–8000 కంప్యూటర్ ఆపరేటర్(F) జీతం–8000. కావలెను. అడ్రస్: కైలాష్‌నాథ్ ఎంటర్ ప్రైజెస్. Opp. పుట్టగుడి నిప్పో ఫ్యాక్టరీ దగ్గర. 9110553735. [NA-10473]

■నెల్లూరు,మినిబైపాస్‌రోడ్డుTDP ఆఫీస్ ఎదురుగా HPCL పెట్రోల్ బంకులో పని చేయుటకు పంపు బాయ్స్ కావలెను. జీతం: 12,000/-. సంప్రదించండి: 89199 23469, 83418 28889. [NA-21777]

■లోటస్‌హాస్పిటల్‌లోపని చేయుటకు అనుభవము గల నర్సింగ్ స్టాఫ్, GNM, B.Sc నర్సింగ్, OT, ఆపరేషన్‌థియేటర్‌స్టాఫ్,Pharmacy with PCI సర్టిఫికేట్, రిసెప్షనిస్ట్ కావలెను. 91212 82909. [N-1216391]

■ఆఫీసు మేనేజర్ కావలెను. Male Graduate, Unmarried. Salary : 8 to 10,000/- శ్రీరాజు IAS,VRCసెంటర్,నెల్లూరు. సెల్: 9441523422. [NA-588]

■ఓ.పి / రిసెప్షనిస్ట్: హాస్పిటల్‌లో ఫుల్‌టైం, పార్ట్ టైం పని చేయుటకు కావలెను. సంప్రదించండి: కస్తూరిబా హాస్పిటల్, సండేమార్కెట్ దగ్గర, పొగతోట, నెల్లూరు. సంప్ర: 94919 22489. [NA-21773]

■వంట మనిషి కావలెను. నెల్లూరు టౌన్, ట్రంకు రోడ్డు, గాంధీబొమ్మ దగ్గర ఇంటిలో వంట చేయుటకు 30-50 సం॥లోపు ఆడమనిషి వైశ్యులు, బ్రాహ్మణులుమాత్రమే కావలెను. 98496 56679. [NA-5384]

■నెల్లూరు,బోసుబొమ్మదగ్గరగలRKTపెట్రోలు బంకులో నైట్/24గంటలడ్యూటీకి యువకులు, కావలెను. వివరములకు సంప్రదించండి: 95501 89885,99082 99973. [NA-5385]

■మీకు టైలరింగ్ వచ్చా! మిషన్ కల్గి ఉంటే 9-16వేల వరకు సంపాదన. మా ఫ్యాక్టరీలో నైటీలు, నైట్ డ్రెస్సులు కుట్టవలెను. హోల్‌సేల్‌గా అమ్ముకోవచ్చు. సంప్ర: 94406 40514. [NA-11235]

■మామెడికల్‌షాపులోపనిచేయుటకు అకౌంటెంట్, సీనియర్‌సేల్స్‌మెన్,కంప్యూటర్‌ఆపరేటర్, CCTV పర్యవేక్షించేందుకు అనుభవం వున్న లేదా ఫ్రెషర్స్ ఫుల్/పార్ట్‌టైం కావలెను.సంప్ర: 90668 41841. [NA-572]

■మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్స్, డెలివరి బాయ్స్, లేడీ కంప్యూటర్ ఆపరేటర్ కావలెను. ఇంటర్వ్యూ డైలీ సాయంత్రం 5 నుండి 7 గం॥ల వరకు. వివరములకు సంప్రదించండి: 97047 94894. [N-785404]

■కొత్తగా స్థాపించబడిన మా ఫుడ్స్ ఫ్యాక్టరీ నందు పర్మినెంట్ పని చేయుటకు యువతి, యువకులు మరియు AMP ఆటోడ్రైవరు, సేల్స్‌మెన్స్ కావలెను. మంచి జీతం ఇవ్వబడును. వివరములకు సంప్రదించండి:7093762174 [N-1226117]

■రాజ్ రిఫ్రిజిరేషన్స్,బోసుబొమ్మసెంటర్,నెల్లూరు నందు పని చేయుటకు Tally నాలెడ్జి గల అకౌంటెంట్స్, హెల్పర్స్ కావలెను. వివరములకు సంప్రదించండి: 98666 72833. [NA-580]

■Airtel ఆఫీసు కిసాన్ నగర్, నెల్లూరులో జాబ్ చేయుటకు కంప్యూటర్ నాలెడ్జ్ గల లేడీస్–2 వెంటనే కావలెను. జీతం8K+ఇన్‌సెంటివ్ 2000 వరకు. కొత్తవారికి ప్రాధాన్యత. 8639192162. [NA-21746]

■MS Pest Control (Govt గుర్తింపు పొందిన సంస్థ) లో పని చేయుటకు యువకులు కావలెను. అనుభవము బట్టి జీతం. ఫ్రెషర్స్‌కు ట్రైనింగ్‌లో 9,000/-. సంప్ర: 77994 00001. [NA-11234]

■నెల్లూరు,హరనాథపురంమెయిన్‌రోడ్‌లోAMR పెట్రోల్ బంకు నందు డే & నైట్ షిఫ్ట్‌లో పని చేయుటకు యువతి / యువకులు సంప్రదించండి: 89852 64143, 94947 97343. [NA-5380]

■కొమిట్ల బస్ సర్వీసెస్ నందు పని చేయుటకు కండక్టర్స్ కావలెను. అర్హత: ఇంటర్ / 10th, జీతం: 20రోజులకు 20వేలు. వివరములకు సంప్రదించండి:91004 14330. [NA-5381]

■నెల్లూరు ప్రముఖ రియల్ ఎస్టేట్ ఆఫీసు నందు పని చేయుటకు కంప్యూటర్ అనుభవమున్న లేడీ టెలికాలర్ కావలెను. వివరములకు సంప్రదించండి:9000938989, 9553550499. [NA-1655]

■నెల్లూరు జిల్లాలో పని చేయుటకు సెక్యూరిటి గార్డ్స్ కావలెను. ఆకర్షణీయమైన జీతం కలదు. వివరములకు సంప్రదించండి: 94948 33654, 77026 42657. [NA-5377]

■మా ప్రముఖ సంస్థ నెల్లూరునందు పని చేయుటకు మార్కెటింగ్ఎగ్జిక్యూటివ్స్(M) కావలెను. Qlf: 10th, Inter (Freshers also can Apply). Contact 91500 61325, 91500 11538. [NA-5376]

■నెల్లూరు శ్రీ తిరుమల ఆటో ఫైనాన్స్ నందు వర్క్ చేయుటకులేడిఆఫీస్‌అసిస్టెంట్ జీ:13వేలు, కలెక్షన్ ఎగ్జి॥(జెంట్స్) జీ: 15వేలు+ 4 పెట్రోలు, బిజినెస్ ఎగ్జి॥(జెంట్స్)జీ:12వేలు+ఇన్సె॥ 9100960679. [NA-21761]

■నెల్లూరు టౌన్‌లో ప్రముఖ మెడికల్ షాపులో పని చేయుటకు Minimum 3 Years అనుభవం కల్గిన సేల్స్‌మెన్స్ / గర్ల్స్ కావలెను. వివరములకు సంప్రదించండి: 75698 97700. [NA-21758]

■అతి తక్కువ పెట్టుబడితో కంపెని నుండి పంపించే పాత రికార్డ్స్ చూసి క్రొత్త రికార్డ్స్ వ్రాసి నందుకు వారం వారం అధిక ఆదాయం పొందండి. వివరాలకు ఫోన్ : 8465843194 [G-393]

■150 సేల్స్ ఎగ్జిక్యూటివ్స్ ఆంధ్ర, తెలంగాణ ప్రతి జిల్లాలో మాబ్రాంచ్‌లో పనిచేయుటకుకావలెను. Bright Future కలదు. Age :18-32సం॥. M/F, సంపాదన: 10-15kతో ప్రారంభం. సంప్ర : TS: ఫోన్ : 78811 66439, ఫోన్: AP : 78662 43104 [V-10236]

■విజయవాడలో A/c & Coolers రెంటల్ (towerac.com) కంపెనీకి A/c టెక్నీషియన్స్-3, డోర్ డ్రైవరు-3, హెల్పర్లు-5, జీతం: 18-25,000 ట్రైనింగ్/భోజనం/వసతి ఫ్రీ ✆ 90300 44646. [B-1226251]

■ప్రముఖ రియల్ ఎస్టేట్ కం॥లో నెలకు లక్షపైగా సంపాదించే అవకాశం. ఆసక్తి ఉన్నవారు సంప్ర: M/F టీమ్ లీడర్స్, మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్స్ జాబ్స్ Ph: 9440787678, 6303727932 [HA-2554]

■పనివారు కావలెను. హైదరాబాద్, బెంగళూరులో ఉండి ఇంటిపని, వంటపని, వృద్ధుల సేవ, పిల్లల పోషణకు స్త్రీలు, కావలెను. సంప్ర॥ 9391912949, 040-40123376. [H-792834]

■VIP's ఇంట్లో పేషెంట్‌ని చూసుకోడానికి స్త్రీలు/పురుషులు అర్జెంటుగా కావలెను. ఆయా, వార్డ్ బాయ్స్ నర్సులు, వంటవారు, Rmp Dr. Q-5th-డిగ్రీ, 10-30 వేలు జీతం, భో+రూం ఫ్రీ, Hyd. ఫోన్ : 7995365999 [HA-1030]

■లేపాక్షి హోంకేర్ హైదరాబాద్ నందు వృద్ధులను, పేషెంట్స్‌ను చూసుకొనుటకు వర్కర్స్ / నర్సులు కావలెను. ఉచిత వసతి+ భోజనం. జీతం: 20K ఏజెంట్ కమీషన్ 5K. ఫోన్ : 9640300074 [HA-1019]

■ప్రముఖ ఎయిర్ కంప్రెస్సర్స్ కంపెనీ వారికి 1) సర్వీస్ ఇంజినీర్స్ / మెకానిక్స్ 2) సేల్స్ ఇంజినీర్స్ / సేల్స్ ఎగ్జిక్యూటివ్స్ కావలెను. అనుభవం గలవారు / ఫ్రెషర్స్ సంప్రదించండి. ✆ 98481 13083, 77805 26322, Mail: coastguru@gmal.com [B-1936]

■బజాజ్ చేతక్ ఎలక్ట్రిక్ స్కూటర్ షోరూం నందు పనిచేయుటకు ఆటో మొబైల్ ఫీల్డ్‌లో అనుభవము కలిగిన సేల్స్ మేనేజర్ మరియు సేల్స్ ఎగ్జిక్యూటివ్ Male & Female కావలెను. నెల్లూరు. వివరములకు సంప్రదించండి: 83338 33567. [NA-1475]

■కావలి పట్టణంలో నూతనంగా ప్రారంభిస్తున్న హోండా బైక్ షోరూం నందు పని చేయుటకు యువతి/యువకులు కావలెను. బైక్ మెకానిక్స్, షోరూం ఎగ్జిక్యూటివ్స్ (లేడీ/జెంట్) ఫీల్డ్ సేల్స్ ఎగ్జిక్యూటివ్స్, కంప్యూటర్ ఆపరేటర్స్. సంప్రదించండి: 99850 53087, 92464 38100. [N-781605]

గమనిక
సాక్షి తెలుగు దినపత్రికలో రోజూ ప్రచురించే క్లాసిఫైడ్ ప్రకటనలు చదివి, వాటిని నిశితంగా పరిశీలించిన పిదప ప్రతిస్పందించాల్సిందిగా మా పాఠకులను కోరడమైనది. ప్రకటనదారు తెలిపే లేదా క్లెయిమ్ చేసే వాటితో ఈ వార్తా పత్రికకు ఎలాంటి సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.
ప్రతి రోజు క్లాసిఫైడ్స్ సాయంత్రం 3 గంటల వరకు మాత్రమే తీసుకోనబడును. ఆ పైన పంపిన ప్రకటనలు ప్రచురించబడవు.